
www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 6 ఫిబ్రవరి 2025

5

తిరుపతి



వైసిపి కీలక నిర్ణయం

ఎనిమిది మంది కార్పొరేటర్లపై బహిష్కరణ వేటు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఆర్సి మునికృష్ణకు ఓటింగ్‌లో మద్దతు పలికిన వైసిపి కార్పొరేటర్లపై బహిష్కరణ వేటు వేస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతికి చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లను పార్టీ నుంచి తొలగించినట్లు ప్రకటించింది. 10వ వార్డు కార్పొరేటర్ దొడ్డారెడ్డి గున్న సాయి ప్రతాప్ రెడ్డి, 11వ వార్డు కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవళిక, వైసిపి నాయకులు దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, 32వ వార్డు కార్పొరేటర్ సి. శైలజ, వైసిపి నాయకులు తిరుత్తణి వేణుగోపాల్, 33వ వార్డ్ కార్పొరేటర్ దూది కుమారి, వైసిపి నాయకులు దూది శివప్రసాద్, 43వ వార్డు కార్పొరేటర్ ఆవుల రాధ, ఆవుల మురళీ యాదవ్‌లపై పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. ఈ చర్యతో తిరుపతి రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం నేపథ్యంలో, బహిష్కృత కార్పొరేటర్లు తమ భవిష్యత్తు కార్యాచరణపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, పార్టీ క్రమశిక్షణ పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైసిపి వర్గాలు పేర్కొన్నాయి.

రాష్ట్రానికి ద్రోహం అన్యాయం

• కేంద్ర బిజెపి ప్రభుత్వ తీరుకు ప్రజా, కార్మిక, వ్యవసాయ సంఘాల నిరసన • బడ్జెట్ ప్రతుల దహనం



తిరుపతిలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

తిరుపతి టౌన్: కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్ల అమలును నిలిపి వేయాలని, తక్షణం రద్దు చేయాలని, బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిందని ఈ విధానాలను నిరసిస్తూ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను, దహనం చేసి లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె వేణుగోపాల్, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, రైతు సంఘం నాయకులు మంగాంబ గోపాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి హేమలత, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రహ్మణ్యం, ఐఎఫ్‌టియు నాయకులు విజయ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందన్నారు. కార్మిక చట్టాలు తమకు అడ్డంకిగా ఉన్నాయని రద్దుచేసి పెట్టుబడి దారులకు పెద్దపీట వేయడానికి లేబర్ కోడ్లను తెచ్చారని, కార్మిక వర్గం అన్యాయాలపై తిరుగుబాటు బాట పట్టేలా కార్మికులను చైతన్యపరిచి యావత్ కార్మికులను ఈ పోరాటంలో పాల్గొనాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని కనీసం మద్దతు ధర లేక ప్రతి సంవత్సరం లక్షలమంది రైతులు రోడ్డున పడుతున్నారన్నారు. రైతుల వ్యతిరేక నల్ల చట్టాలను తక్షణం రద్దు చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున నిరసనగా పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి సుబ్రహ్మణ్యం ఎన్ మాధవ కృష్ణ, పి మునిరాజా, పి బుజ్జి, పి చిన్న, ఎం నరేంద్ర, రమేష్, తంజావూరు మురళి, వాసు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి సాయిలక్ష్మి, ఏఐటియుసి నాయకులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరాములు, కే వై రాజా, శివ, మహేంద్ర, అల్లా బాష, గోవిందస్వామి వైయస్ మనీ పాల్గొన్నారు.



తిరుపతిలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో

తిరుపతి సిటీ: కార్మిక వర్గానికి నిర్వీర్యం చేసే నూతన చట్టాలు రద్దు చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అధ్యక్షులు చిన్న ఆధ్వర్యంలో నూతన కార్మిక చట్టాల ప్రతులను బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పి మునిరాజా, శ్రీరాములు, సుందరం ,శ్రీను, రమణ పాల్గొన్నారు.



సత్యవేడులో

సత్యవేడు: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇవ్వకుండా ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను సత్యవేడు గాంధీ విగ్రహం వద్ద దహనం చేసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్, సిఐటియు మండల నాయకులు మునస్వామి, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, శ్రీను, ఆటో కార్మికులు బాబు, అలిమేలు, మంజుల, బుజ్జమ్మ, మోహన్ బాబు శేఖర్, అంకయ్య, దినేష్, శ్రీనివాసులు, పుష్ప, విద్య, మహి, గౌరీ పాల్గొన్నారు.



కెవిబిపురం లో

కేవీబిపురం: కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా కెవిబిపురం మండల తహశీల్దారు కార్యాలయం ఎదుట రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి శంకరయ్య, బుజ్జమ్మ, వెంకటమ్మ, చిట్టెమ్మ, మురుగయ్య పాల్గొన్నారు.



గూడూరు లో

గూడూరు టౌన్ : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ సిపిఎం గూడూరు కమిటీ నాయకుల ఆధ్వర్యంలో గూడూరు టవర్ క్లాక్ సెంటర్ వద్ద బుధవారం కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పి శ్రీనివాసులు, ఎస్ సురేష్, ఎస్‌కె జిలానీ , వెంకటరామిరెడ్డి , ప్రసాద్, రమణయ్య, శంకరయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.



రేణిగుంటలో

రేణిగుంట: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి కోత, లేబర్ కోడ్ బిల్లుకు వ్యతిరేకంగా రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. కార్మికులకు ఉరితాడుగా మారిన 'లేబర్ కోడ్' లపై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరినాథ్, సిపిఐ నాయకులు తులసి రాజన్, సిపిఎం రేణిగుంట శాఖ కార్యదర్శి కె ఈశ్వరమ్మ, రూరల్ కార్యదర్శి సెల్వరాజ్, సీనియర్ నాయకులు దిలీప్ బాషా, కృష్ణ, మునిస్వామి, పద్మమ్మ, సిడబ్ల్యుసి హమాలి యూనియన్ సిఐటియు నాయకులు శివ, నాగూర్ బాష, విజయ్, ఆశీర్వాదం, రమణయ్య పాల్గొన్నారు.



నాగలాపురంలో

నాగలాపురం: బడ్జెట్‌లో ఏపీకి బడ్జెట్లో నిధులు ఇవ్వకుండా ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నాగలాపురంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల, ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మురుగేష్, సిఐటియు మండల నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాగలాపురం గ్రామ కార్యదర్శి సుబ్బమ్మ, బాలాజీ , పద్మ ,మేనక, అను, మునెమ్మ సంగీత, ప్రభు పాల్గొన్నారు.



నాయుడుపేటలో

నాయుడుపేట: బడ్జెట్‌లో రాష్ట్రానికి ద్రోహం చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు నాయుడుపేట కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకవి, ముకుంద, సిఐటియు నాయకులు కరీముల్లా, సిపిఎం నాయకులు మహేష్ బాబు, ప్రతాపు, రజక సంఘం నాయకులు అక్రపాక పుట్టయ్య, వెంకయ్య పాల్గొన్నారు.



ఏర్పేడులో

ఏర్పేడు : సిపిఎం, కెవిపిఎస్, రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, రైతు సంఘం నాయకులు రంగయ్య, కెవిపిఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో

శ్రీకాళహస్తి: రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్రం తీరును నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలో సిఐటియు నాయకులు బుధవారం బడ్జెట్ ప్రతులను దహనంచేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, అన్వర్ బాషా, రాధమ్మ, గురునాథం పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి

• లేబర్ కోడ్‌లను వ్యతిరేకించాలి • మార్చి 18న సమ్మెకు తరలిరావాలి
• కార్మిక వర్గానికి సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు కె హేమలత పిలుపు



మాట్లాడుతున్న సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు కె హేమలత

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: కేంద్ర బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను కాలరాస్తోందని, ఈ విధానం అమలును నిరసిస్తూ మార్చి నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా మార్చి 18వ తేదీ నిర్వహించనున్న సమ్మెకు కార్మిక వర్గం ఐక్యంగా తరలి వచ్చి నిరసన గళం చాటాలని సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు కె హేమలత పిలుపునిచ్చారు. 'కార్మిక వర్గానికి శాపం.. లేబర్ కోడ్ అమలు' పై తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో బుధవారం తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు కె హేమలత మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గానికి ద్రోహం చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. దీన్ని కార్మికులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం వుందన్నారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికంగా రావడంతో నాలుగు లేబర్ చట్టాలు ఎప్పుడైనా అమలుకు ఉత్తర్వులు ఇస్తామని ఇటీవల ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ సమావేశాల్లో కార్మిక నాయకుల సమక్షంలో ప్రకటించారన్నారు. కార్మిక వర్గానికి ఉన్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్ ముఖ్య ఉద్దేశమని , సరళీకరణ విధానాల అమలులో భాగంగా కార్మిక చట్టాలు తమకు అడ్డంకిగా ఉన్నాయని వాదిస్తున్నారన్నారు. కార్మిక హక్కులను కాలరాసి పెట్టుబడిదారులకు పెద్దపీట వేయడానికి లేబర్ కోడ్‌లు అమలుకు సిద్ధమైతే కార్మిక వర్గం నిరవధిక సమ్మెలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కొత్త లేబర్ చట్టాల వల్ల 45 రోజులకు యూనియన్ రిజిస్ట్రేషన్ గడువును ఎత్తివేశారన్నారు. తమిళనాడులోని సాంసంగ్ కార్మికులు భారీ పోరాటం చేసి విజయం సాధించారని గుర్తు చేశారు. యాజమాని అనుకూల యూనియన్ అయితే రెండు రోజుల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకుని వెసులుబాటు కల్పించారని ఇది చాలా దారుణం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాలు కార్పొరేటర్లు కోరుతున్నట్లు పని గంటలు ఇష్టం వచ్చినట్లు పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎల్ అండ్ టి యాజమాని సుబ్రహ్మణ్యం నెలకు 48 గంటలు బదులు 90 గంటలు కార్మికులు పనిచేయాలని డిమాండ్ చేయడం కార్మికుల శ్రమ దోపిడీ గురి చేయడమే అన్నారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలు అమలు జరిపితే తిరుగుబాటు అనివార్యమన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు .ముఖ్యంగా టిటిడి లాంటి ధార్మిక సంస్థల్లో కార్మిక చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని, కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. టీటీడీ అటవీ కార్మికుల సమ్మె మూడున్నర సంవత్సరం పాటు పోరాటం చేసి విజయం సాధించామన్నారు. శ్రీవారి మెట్టు చిరు వ్యాపారస్తులు 170 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా కనీసం టిటిడి యాజమాన్యం స్పందించకపోవడం దారుణం అన్నారు. లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు పెద్ద సంఖ్యలో పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ సదస్సులో మధ్యతరగతి ఉద్యోగుల సమన్వయ కన్వీనర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

చిరుత పిల్లల కోసం గాలింపు



మాట్లాడుతున్న అటవీ శాఖాధికారులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చిరుత పిల్లలు కూడా ఉన్నట్లు అనేక ఫోన్ కాల్స్ అటవీ అధికారులకు చేస్తున్నారని, దీనిపై అటవీ శాఖ ఉప ఎఫ్ఆర్ఓలు నాగ భూషణం, సుదర్శన్, అటవీ బయాలజిస్ట్ సౌజన్యలు వర్సిటీ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ఎన్ఎస్ఎస్, మీడియా కోఆర్డినేటర్ డాక్టరు పాకనాటి హరికృష్ణల దృష్టికి తీసుకువచ్చి వర్సిటీలో బుధవారం ఫారెస్ట్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇందు కోసం ఫారెస్ట్ అధికారులు వంద మందితో నాలుగు లేయర్లగా మొదటి లేయర్ గా 20 మంది ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, రెండవ లేయర్‌గా వర్సిటీ సెక్యూరిటీ, మూడవ, నాలుగవ లేయర్‌గా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వర్సిటీ విద్యార్థులు ఉంటూ బుధవారం ఉదయం 10.30 గంటలకు పెరంబులేషన్ (గమ్యం లేని గమ్యం కోసం వెతుకులాట) ప్రక్రియ తో వర్సిటీని జల్లెడ పడుతూ ముందుకు సాగారు. మొదట ఇంజనీరింగ్ కళాశాల ట్రిపుల్ – ఈ విభాగం దగ్గర నుంచి ఫార్మాస్యూటికల్ కాలేజ్, కేంద్రీయ లైబ్రరీ తదితర ప్రాంతాలలో మూడు గ్రూపులుగా విడిపోయి ప్రారంభించారు. ఇది సాయంకాలం నాలుగున్నర వరకు కొనసాగింది.

లభ్యం కాని చిరుత పిల్లల ఆచూకీ

ఇప్పటివరకు పరిశీలించిన ప్రాంతంలో చిరుత పిల్లలు ఆచూకీ లభ్యం కాలేదు. చిరుతలను పట్టేందుకు నాలుగు రోజులు క్రితం నాలుగు బోనులు ఏర్పాటు నాలుగు బోన్లు ఏర్పాటు చేశారు. ఆ ట్రాపులు కూడా అది దొరకడం లేదు. చిరుతపులి ప్రవర్తన గురించి ఫారెస్ట్ బయాలజిస్ట్ సౌజన్య మాట్లాడుతూ అవి చాలా తెలివైనవిగా, మనిషి ఉనికికి దూరంగా కుక్కల్ని మాత్రమే ఆహారంగా ఎత్తుకు వెళుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కల్చరల్ కోఆర్డినేటర్ పత్తిపాటి వివేక్, అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టరు మణి, సెక్యూరిటీ ఇన్‌ఛార్జి మదన్ మోహన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తనిఖీ సిబ్బంది నిర్లక్ష్యం!

అన్యమత స్లోగన్స్ ఉన్న కారు విడిచిన సిబ్బంది

ప్రజాశక్తి -తిరుమల: టిటిడి భద్రతా వైఫల్యాలు.. తనిఖీల్లో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తిరుమల కొండపై అన్యమత ప్రచారం నిషేధం.. నేరం. కనీసం కార్లకు ఇతర మతాలకు చెందిన స్టిక్కర్లు ఉండటం కూడా నేరం..ఏదైనా కార్లపై ఇతర మతాల దేవుళ్లకు చెందిన స్లోగన్స్, స్టిక్కర్లు ఉంటే తిరుపతిలోని అలిపిరి టోల్ గేట్ దగ్గర భద్రతా సిబ్బంది వాటిని నిలిపివేస్తారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే తిరుమల కొండపైకి అనుమతి ఉంటుంది. ఈ నెల 5వ తేదీ తిరుమల కొండపై బైబిల్ స్లోగన్ స్టిక్కర్లు ఉన్న కార్లు స్వేచ్ఛగా తిరగటం చర్చనీయాంశమైంది. అలిపిరి దగ్గర ఆ స్లోగన్‌పై కనీసం స్టిక్కర్లు కూడా వేయక పోవటం.. అలాంటి వాహనాన్ని యథావిధిగా కొండపై అనుమతించటంపై ఇప్పుడు విమర్శలు వస్తున్నాయి. అలిపిరి తనిఖీ కేంద్రంలో మరో మారు నిఘా వైఫల్యం ఈ ఘటనతో వెలుగులోకి వచ్చింది. టిటిడి విజిలెన్స్ సిబ్బంది సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే అపవాదులు తెచ్చిపెడుతోంది. తిరుమల కొండపై నందకం గెస్ట్ హౌస్ ఎదుట అన్యమత స్టిక్కర్‌తో ఓ కారు తిరుగటం.. పార్క్ చేసి ఉండటం చూస్తుంటే.. భద్రతా వైఫల్యం కొట్టిచ్చినట్లు బయటపడింది. ఇటీవల తరచూ అలిపిరి దగ్గర బయటపడుతున్న భద్రతా వైఫల్యాలకు ఇది సాక్ష్యంగా వుంది. అలిపిరి దగ్గర తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారనటానికి ఇదే నిదర్శనం.

13 నుండి ఎల్ఆర్ఎస్, బిపిఎస్ మేళా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ(తుడా) ఆధ్వర్యంలో ఈనెల 13,14,15వ తేదీల్లో మేళా నిర్వహించనున్నట్లు ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2020), 2019 బిపిఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ 2019)కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించేందుకు మరో అవకాశం ఇస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఫిబ్రవరి 13,14, 15వ తేదీలలో పెండింగ్‌లో ఉన్న అన్ని ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఈ ప్రత్యేక మేళా నిర్వహించనున్నామని తెలిపారు. దరఖాస్తుదారులు, ఎల్‌టిపిలు ఫిబ్రవరి 13 నుండి15 వరకు ఉదయం 10 నుండి 6 గంటల వరకు తుడా కార్యాలయాన్ని సందర్శించి ఈ దరఖాస్తులు పరిష్కరించుకోవాలని ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య తెలిపారు.


విసిల రేసులో పలువురు ఆచార్యులు

• మాజీలు సైతం పోటీకి సై • గెలుపు కుర్చీ ఎవరిదో..?

పజాశక్తి - క్యాంపస్ : ఎస్‌వియు విసి సీటు దక్కించుకునేందుకు పలువురు ఆచార్యులు పోటీ పడుతున్నారు. మాజీలు సైతం తీవ్రంగా యత్నిస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌వియు విసి సీటు ఎవరిని వరిస్తుందోనని ఆసక్తికరంగా మారింది.

విసిల రేసులో పలువురు ఆచార్యులు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల తర్వాత రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల ఉపకుల పతులు వివిధ అనివార్య కారణాల వల్ల ఒకేసారి రాజీనామాలు రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు సమర్పించారు. దీనిపై అప్పట్లో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు స్పందిస్తూ రాష్ట్రంలో ఉన్నత విద్య గాడి తప్పిందని ప్రక్షాళన చేసేందుకు విసిలు రాజీనామా చేశారన్నారు. రాష్ట్రంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం తర్వాత అది పెద్ద సువిశాలమైన ఉన్నత విద్యా కేంద్రంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఘన చరిత్ర ఉంది. ఈ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి పదవి కోసం దాదాపు 200కు పైగా దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. ఇందులో ఎంతో మంది విశ్వ విద్యాలయంలో పది సంవత్సరాల ఆచార్యులుగా సర్వీస్ కలిగి పోటీలో 'సై అంటే సై' అని 'విసి' కుర్చీ కోసం తహతలాడుతూ పోటీ పడుతున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మంత్రి అండ దండలు తమకు పుష్కలంగా ఉన్నాయని ఒక వర్గం వారు చెబుతుంటే, కూటమి ప్రభుత్వంలో జనసేనకి కూడా అవకాశాలు అధికంగా ఉన్నాయని మరొక వర్గం పేర్కొంటూ తాము విసికి ముందున్నామంటూ వర్సిటీలో పలువురు ఆచార్యులు, విద్యార్థి సంఘాల నేతలు, సిబ్బంది గుసగుస లాడుతున్నారు.



మాజీలు సైతం పోటీకి సై

గతంలో ఉపకులపతిగా పని చేసిన వారు కూడా మళ్లీ ఎస్వీయూ విసి పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారు. వర్సిటీలో రిజిస్ట్రార్‌లుగా, రెక్టార్లుగా, ఇన్‌ఛార్జి ఉప కులపతులుగా పని చేసిన ఎంతో మంది మాజీలు గత ప్రభుత్వంలో ఉప కులపతి పోస్టుకు అప్లై చేసి రాక నిరాశ చెందిన ఆశావాహులు ఈ పోస్టుకి తిరిగి మళ్లీ దరఖాస్తు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. అయితే ఉపకులపతి పోస్టుకు 10 సంవత్సరాలు ఆచార్యులుగా పనిచేసిన సర్వీసుతో పాటు పరిశోధన రంగంలోనూ, బోధనా రంగంలోనూ అపార అనుభవం దేశ స్థాయి, ప్రపంచ స్థాయిలో ఆచార్యులతో సరితూగలిగిన పరిజ్ఞానంతో పాటు పరిపాలన రంగంలో నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన విద్యావంతులకు ఇచ్చే విధంగా యూజీసీ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఎస్వీయూలో ఉపకులపతి పదవి ఎవరికి దక్కుతుందో అని మేధావులు పరిశోధకులు వర్సిటీ సిబ్బంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా వర్సిటీలో గతంలో రిజిస్ట్రారుగా పని చేసిన వ్యక్తి ఈ పదవికి తీవ్రమైన పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. విద్యా విభాగం అధిపతి ఆచార్య జానకి రామయ్య, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు వరదరాజుల నాయుడు, బయో కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రస్తుత ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రారు ఆచార్య భూపతి నాయుడు, రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య వెంకట సుబ్బానాయుడు, ఆచార్య హేమ, మాజీ రిజిస్ట్రారు ఆచార్య ఓఎండి హుస్సేన్, ఆచార్య దేవ ప్రసాద్ రాజు, ఆచార్య కిషోర్, ఇంజనీరింగ్ కళాశాలలోని ఆచార్య చెంగయ్య, ఆచార్య ఆర్‌విఎస్ సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ ఆచార్య పద్మావతి, ఆచార్య ఆర్ కె అనురాధ, వంటి పలువురు మాజీలు సైతం ఆశావాహులుగా ఉన్నారు. వివిధ కేటగిరీల ప్రకారం, సామాజిక అంశాల నేపథ్యంలో ఎస్వీయూ విసి పోస్టు వెనుకబడిన వర్గాల వారికి ఇవ్వాలని ప్రతిపాదన వర్సిటీలో బలంగా వినిపిస్తోంది. ఇప్పటి వరకు ఎస్వీయూలో తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి విసీగా రాలేదని అధికారపక్ష నేతలు బహిరంగంగానే చర్చిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో జనసేన సైతం భాగమని తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు విసి పదవి ఇవ్వాలని మరో వర్గం కూడా తీవ్రంగా పోటీపడుతున్నట్లు వర్సిటీలో గుసగుసలాడుతున్నారు.

గెలుపు కుర్చీ ఎవరిదో..?

మేధావులు, సీనియర్ ఆచార్యులు వర్సిటీకి సంబంధించిన వ్యక్తులను కాకుండా, బయట వ్యక్తులు అకాడమిక్ పరంగా మంచి క్రెడిట్ కలిగిన ఐఐటి, ఐఐఎంలకు చెందిన ఆచార్యులను విసి పదవిలో నియమించాలని చెబుతుండడం గమనార్హం. ఎస్వీయూలో అకాడమిక్, పరిశోధనా, బోధనా పరంగా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే దేశంలోని వివిధ జాతీయ సంస్థల నుంచి నిధులను పెద్ద మొత్తంలో సేకరించి వర్సిటీకి తీసుకు రావాలంటే ప్రపంచ స్థాయి నాణ్యత కలిగిన ఐఐటి, ఐఐఎంలలో పని చేసిన సీనియర్ ఆచార్యులను నియమిస్తే ఎంతో లాభదాయకంగా సీనియర్ విశ్రాంత ఆచార్యులు భావిస్తున్నారు. గత ప్రభుత్వంలో జిల్లాలోని మంత్రి సన్నిహితు నికి వీసీ పదవి ఇచ్చారు. ప్రస్తుతం తమ సామాజిక వర్గానికి విసి పదవి ఇవ్వాలని ఒక సీనియర్ ఆచార్యులు అమరావతిలో నెల రోజులుగా తిష్ట వేసి విసి పదవి తనకే ఇవ్వాలని గట్టిగా పట్టుబట్టినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు ఆశావాహులు అమరావతిలోని వివిధ టిడిపి కార్యాలయాలకు, సచివాలయం చుట్టూ చక్కర్లు కొడుతూ మంత్రులు, వారి సన్నిహితులు, బంధువులతో తమ బయోడేటాలను చూపించి వారిని ప్రసన్నం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరి కొందరు ప్రత్యక్షంగానే పార్టీకి ఫండ్ పెద్ద మొత్తంలో ఇస్తున్నట్లు ప్రచారం కూడా చేసుకోవడం గమనార్హం. స్థానికంగా వర్సిటీలలోని వ్యక్తులను విసి పోస్టులో నియమించడం ద్వారా స్థానిక రాజకీయాలు అధికమై వ్యతిరేక ఓట్లు ప్రబలి గత ప్రభుత్వం మాదిరిగా కూటమి ప్రభుత్వమూ కూలిపోయే ప్రమాదం ఉందని మేధావులు విశ్లేషిస్తున్నారు. సుదీర్ఘ పరిపాలనా అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ తప్పిదాలు చేయరని, పారదర్శకత తీసుకొస్తారని వర్సిటీలో కొన్ని వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఏది ఏమైనా నీతి, నిజాయితీ కలిగిన, మంచి అకాడమిక్ సబ్జెక్టు కలిగిన, పరిశోధన రంగంలో మంచి నిపుణత కలిగిన వ్యక్తి ఎస్వీయు అభివృద్ధిని దేశ స్థాయిలో కాకుండా ప్రపంచ స్థాయిలోకి తీసుకెళ్లగలిగే సామర్థ్యం కలిగిన వ్యక్తిని విసి పదవికి ఎంపిక చేస్తే భవిష్యత్తులో తిరుపతిలో ప్రస్తుత ప్రభుత్వానికి ఎంతో మేలు చేకూరుతుందని మేధావులు, సీనియర్ ఆచార్యులు చర్చించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచండి

తడి, పొడి చెత్తపై అవగాహనలో కమిషనర్



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్ మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 22 వ వార్డులోని రాళ్లపల్లి కూడలి, ఎల్‌బి నగర్, పద్మావతి నగర్, సరస్వతి నగర్, మునిరెడ్డి నగర్, తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ తనిఖీలు నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పక్కనే ఉన్న సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో సిబ్బందికి, ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సచివాలయాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. రెసిడెన్స్ అసోసియేషన్ నాయకులు, ప్రజలకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇస్తే కలిగే ప్రయోజనాల గురించి కమిషనర్ స్వయంగా వివరించారు. నగరంలో ప్రజలు తమ సమస్యలను తెలిపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రతి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ పిలుపు నిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిఈ మహేష్, లలిత, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆర్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

కట్టడమేలా.. కొట్టడమేలా..!



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయాధికారులు తీరు నానాటికీ తీసి కట్టుగా మారుతోంది. ఒకరు చెప్పారని కట్టడం..మరొకరు తిట్టారని కొట్టడం వీరికి పరిపాటిగా మారుతోంది. ఆలయ అధికారుల అనాలోచిత నిర్ణయాలు వెరసి..భక్తుల సొమ్ము వృధా అవుతోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలోని పాలక మండలి ఆధ్వర్యంలో శివయ్య గోపురం నుంచి తిరుమంజనం గోపురం వరకు రూ.27 లక్షలు ఆలయం సొమ్ము వెచ్చించి ప్రహరీ గోడ కట్టారు. గత ఏడాది శివరాత్రి ఉత్సవాల సమయంలో ఈ ప్రహరీ గోడ అంశం పెద్ద దుమారం రేపింది. మాస్టర్ ప్లాన్ జోన్ లో ప్రహరీ కట్టడం కూడా విమర్శలకు దారి తీసింది. అయినా అధికారులు ముందుకే వెళ్లారు. అయితే సరిగ్గా ఏడాది తిరగకముందే ఆ ప్రహరీ గోడను రామాలయం సమీపంలో 30 అడుగుల మేర బుధవారం ఇంజనీరింగ్ అధికారులు కూల్చేశారు. 'భక్తుల సొమ్ము వెచ్చించి కట్టడమేలా.. చివరకు నాలుక కరుచుకొని కొట్టడమేలా..?' అంటూ పట్టణ ప్రజలు బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నారు.

అడ్డుగా ఉన్న భాగాన్ని తొలగిస్తున్నాం

రామాలయం సమీపంలోని మూడు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అడ్డుగా ఉన్న 30 అడుగుల ప్రహరీ భాగాన్ని మాత్రమే తొలగిస్తున్నాం. మూడు రోడ్ల కూడలిని మరింత విస్తరించడమే కాకుండా, అందంగా తీర్చిదిద్దేందుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు పనులు చేపడుతున్నాం.

- మురళీధర్ రెడ్డి, ఆలయ ఈఈ.

నూతన బస్సు సర్వీసులు ప్రారంభం



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాశక్తి -కోట : కోట మండలం లోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాకాడు డిపో చరిత్రలో మొదటి సారి 6 కోట్ల రూపాయలతో 10 నూతన బస్సులను బుధవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించారు. ప్రయాణీకులు నూతన బస్సులను ఉపయోగించు కోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ డి సి సి వైస్ ఛైర్మన్ నల్లపరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, తీగల సురేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ బాడీ సమావేశం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: బుధవారం సిఐటియు ఆఫీస్ లో సూళ్లూరుపేట వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సూళ్లూరుపేట సిఐటియు కార్యదర్శి కె.లక్ష్మయ్య అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో సూళ్లూరుపేట మున్సిపల్ కార్మికులు కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా చిన్నిబాబు, కార్యదర్శిగా వెంకటరత్నం, ఉప కార్యదర్శిగా బాలయ్య, కోశాధికారిగా కళ్యాణ్, మహిళా సభ్యులుగా జయమ్మ, అక్షమ్మ, వెంకటలక్ష్మి తదితర ఆరు మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక త్యాగరాజా వీధిలోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. దాతలు డాక్టర్ జయలక్ష్మి, కొమ్మల పూడి రమ ఐదు వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన, ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి లలితా సభ్యులు స్నేహలత, విజయ , రెడ్ సంస్థ సభ్యులు పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఓజిలి: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల అధ్యక్షులు గడ్డం అరుణారెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు రఘురాంరాజు గత సమావేశంలో తెలిపిన సమస్యలు ఎంతవరకు పరిష్కారమయ్యాయని వివరణ అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఈ మూడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: స్థానిక నెల్లుట్లవారి పంచాయితీ గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ గిడ్డయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు, వివిధ రికార్డులను, రిజిష్టర్లను పరిశీలించారు. రికార్డులను అప్డేట్ గా ఉంచాలని, విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికేట్లను ఆలస్యం చేయకుండా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డి సోమశేకర రెడ్డి,సిబ్బంది వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని ఆహారం ఇస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రేషన్, హాస్టల్స్‌లో ఆహార సరఫరాలో ఎక్కడైనా అవకతవకలు జరుగుతుంటే ప్రజలు ఫుడ్ కమిషన్ వాట్సాప్ నెంబర్ 9490551117కి వీడియోల ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్స్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో తాసిల్దార్ చంద్రశేఖర్,సి.డి.పి.వో, పౌరసరఫరాలు, విద్యాశాఖ అధికారులు సనత్ కుమార్, పాల్గొన్నారు.

ఎంబీఏ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎంబీఏ రెండవ సెమిస్టర్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని జై భారత్ నేషనల్ పార్టీ రాయలసీమ విద్యార్థి విభాగం సభ్యులు వర్సిటీ ఇంచార్జీ విసి ఆచార్య అప్పారావుని కలిసి వినతి పత్రం ఇచ్చారు. 6 నెలలు కావస్తున్న ఇంకా ఫలితాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విసి స్పందించి సమస్య పరిష్కారిస్తామన్నారు.

సి.సి రోడ్లు, గోకులం షెడ్ల పరిశీలన

ప్రజాశక్తి – శ్రీకాళహస్తి రూరల్: తిరుపతి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి.డి శివప్రసాద్ ఉపాధి హామీ నిధులతో నిర్వహిస్తున్న పలు కొత్త నిర్మాణాలను బుధవారం పరిశీలించారు. మొదటగా గుంట కింద పల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం ముచ్చివోలు గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గోకుల షెడ్లను, వేలవేడు పంచాయతీలో సిమెంట్ రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సహాయక సంచాలకులు ప్రేమ్ కుమార్, చంద్రశేఖర్ రాజు, శ్రీకాళహస్తి మండల ఏపీవో దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మునిసిపల్ చైర్మన్ జన్మదిన సంబరాలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు బుధవారం అభిమానుల కోలాహలం మధ్య జరుపుకున్నారు. కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు.మాజీ పట్టణ వైసీపీ అధక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు శ్రీమంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధికోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌ల ఆదేశాల మేరకు బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పురపాలక సంఘ కమిషనర్ మంజునాథ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. https://apobmms.apcfss.in వెబ్సైట్‌లోగానీ, సచివాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు నుండి ఊతుకోటుకు వెళ్లే ప్రధాన రహదారిపై సత్యవేడు మండలం మదనంబేడు గ్రామలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న రహదారి స్థలాన్ని ఆక్రమించుకుని ఇండ్లు నిర్మించి రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తాసిల్దార్ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం సమర్పించారు. ఆయన స్పందిస్తూ విచారణ చేపట్టాలని విఆర్ఓను ఆదేశించారు.

ఫిజియోథెరపి డాక్టర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష తిరుపతి వారిచే ప్రత్యేక అవసరాలు నిమిత్తం పిల్లల భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ డాక్టర్‌గా సి విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం భవిత కేంద్రం లో ఫిజియోథెరపీ క్యాంపు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయ్యప్పరెడ్డి, నయోమి పాల్గొన్నారు.

గుండె నొప్పి మందు అందుబాటులో ఉంది

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: గుండె నొప్పికి ఉపయోగించే ఖరీదయిన టెనెక్ట్ ప్లెస్ మందు చిన్నగొట్టిగల్లు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో వుందని సీహెచ్ సి వైద్యాదికారి డాక్టర్ ఎమ్. శ్రీధర్ తెలిపారు. కావున మండల, పరిసర ప్రాంతాల ప్రజలు గుండెపోటుకు గురైన విపత్కర పరిస్థితుల నుండి బయటపడడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వ హించాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు.

కాలేజీ తెరచినా.. మెస్సులు తెరవరా?

- ఎస్ఎఫ్ఐ



నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో మెస్సులు తెరవాలని, విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలోని ప్రిన్సిపాల్ ఆఫీస్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరేంద్ర, వినోద్‌లు మాట్లాడుతూ వర్సిటీలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు రెండు మెస్సులు నిర్వహణలో ఉండగా కేవలం మొదటి సంవత్సరం విద్యార్థులకు మాత్రమే మెస్సు తెరిచి, రెండవ సంవత్సరం విద్యార్థులకు హెచ్ బ్లాక్‌లో ఉన్న మెస్సు తెరవకుండా నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న ఇ-మెస్సుకి వెళ్ళండని చెప్పడం బాధాకరమని, ప్రభుత్వం ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు ఇవ్వకుండానే పూర్తిగా మెస్ బిల్లులు చెల్లించాలని నిబంధనలు పెట్టడం ఏ మాత్రం సరికాదని అన్నారు. ఇక్కడ చదువుకుంటున్న వారు బడుగు, బలహీన వర్గాల పిల్లలేనని, వర్సిటీ అధికారులు ప్రభుత్వం నుండి రావాల్సిన ఉపకార వేతనాల కోసం కృషి చేయకపోవడం దారుణమని వాపోయారు. యూనివర్సిటీలో చిరుత సంతరిస్తుండడంతో రాత్రిపూట ఎనిమిది గంటలకి ఒక కిలోమీటర్ దూరం నడుచుకుంటూ ఇ-మెస్సుకి వెళ్లి భోజనం చేయడం చాలా ప్రమాదకరమని, మా ప్రాణాలకి ఏదైనా హాని జరిగితే యూనివర్సిటీ బాధ్యత కాదని బోర్డులు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. యూనివర్సిటీ చుట్టూ కాంపౌండ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. పీజీలో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని కారణం చూపి పీజీ విద్యార్థులకు సంబంధించిన హెచ్ బ్లాక్‌ని మూసివేసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంటుకు అప్పచెప్పే కుట్రలు మానుకోవాలన్నారు. హెచ్ బ్లాక్ నుంచి ఒక విద్యార్థిని కూడా మీరు కదిలించలేరని వాళ్ళు హెచ్చరించారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వార్డెన్ స్పందిస్తూ మధ్యాహ్నం, రాత్రి పూట హెచ్ మెస్సులోనే భోజనం ఏర్పాటు చేస్తామని, ఉదయం పూట అల్పాహారం మాత్రం డి-మెస్సులో ఏర్పాటు చేస్తామని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 80 మందికి పైగా మెస్సులో ఎన్రోల్మెంట్ అవ్వగానే పూర్తిగా హెచ్ మెస్సులోనే భోజనం తయారుచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

ఈ ధర్నాకు పరిశోధక విద్యార్థులు అశోక్ కుమార్, మాధవ్ కృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వీరేష్, సాయి, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేశారు. 17 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి వద్ద హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం 17 మందికి 1,70,000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించినారు.

ఆటో డ్రైవర్ మృతికి కారకులైన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - సత్యవేడు: ఆటోడ్రైవర్ మృతికి నిరసనగా సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో సత్యవేడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సత్యవేడు మండలం, ఓబుల రాజు కండ్రిగ దళితవాడ చెందిన ఆటో డ్రైవర్ లక్ష్మయ్యపై అదే గ్రామానికి చెందిన అగ్రకులావారు కులం పేరుతో దూషించి, దాడి చేసి అతని మృతికి కారకులయ్యారని వారు ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా దళిత శాసనసభ్యులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తక్షణమే స్పందించి, నిందితులను అరెస్టు చేసి, దళిత కుటుంబాలకు రక్షణ కల్పించి, వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మునస్వామి, కృష్ణయ్య, బాబు, అలిమేలు, మంజుల, పుష్ప, గౌరీ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కలెక్టర్ సుడిగాలి పర్యటన
- పిచ్చాటూరు, పాలమంగళంలలో సీసీ రోడ్లు ప్రారంభం
- పిచ్చాటూరు అరణియార్‌లో 14 లక్షల చేప పిల్లలు విడుదల
- నాగలాపురం మండలంలో దుస్థితిలో ఉన్న రోడ్లు, వంతెనలు పరిశీలన



చేప పిల్లలను వదులుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చా టూరు: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, కలెక్టర్ వెంకటేశ్వర్లు సత్యవేడు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. వారు పాలమంగళం చేరుకుని సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పిచ్చాటూరు బైపాస్ కూడలి వద్ద ఆరణియార్ పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆరణియార్ గేట్ల వద్దకు చేరుకొని చేప పిల్లలను జలాశయంలో వదిలారు. పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆగిపోయిన ఆరణియార్ పనులను పూర్తి చేయాలని స్థానిక రైతులు, ప్రజలు ఎమ్మెల్యే, కలెక్టర్లకు విన్నవించారు. నాగలాపురం మండలంలో దెబ్బతిన్న ద్వారకా నగర్ కాజ్ వేను, టీపీ కోట రోడ్డును సందర్శించారు. చివరిగా దాసుకుప్పం బైపాస్ రోడ్డు వద్దకు వారు చేరుకోగా రోడ్డు నిర్మాణ పనులు తర్వగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో మహమ్మద్ రఫీ, మాజీ మార్కెటింగ్ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, పద్దు రాజు ఆయకట్టు చైర్మన్ రవి, జయ చంద్ర నాయుడు,వాసు రెడ్డి, ఆరుళ్ ప్రకాష్, చిన్న , ఢిల్లీ,రజిని ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల వేషధారణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో వివిధ వేషధారణలో వీక్ష ది స్కూల్ విద్యార్థులు తాతిరెడ్డి వేదాహర్షిత రెడ్డి, రుత్విక్ సింహారెడ్డి, డాక్టర్ శ్రీరామ్ బాబులు అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కె.విమల మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కళల పట్ల ప్రతిభ కనబర్చడంతో దేశ గౌరవాన్ని పైస్థాయిలో నిలపగలరని తెలిపారు.

వెంకటరమణకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జనాభా విద్య విభాగం, సోషల్ వర్క్ విభాగంలో ఆచార్య టి.చంద్రశేఖరయ్య అమెరికా యూనివర్సిటీ ఇచ్చిన గౌరవ డాక్టరేట్‌ను బి. వెంకటరమణకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ. వెంకటరమణ "ఇమ్యూనిటీస్ అండ్ సెర్ఫ్ డిస్క్రిప్షన్ ఇన్ టెస్ట్ మనీ వేర్ ఆఫ్ దెన్ కాజుడి డిగ్రీ టు బి ఇన్ ప్రింటెడ్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఎస్వీయూలో ర్యాగింగ్ ?

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బుధవారం అన్నపూర్ణ క్యాంటీన్ మిద్దెపైన సైన్స్ కళాశాలకు చెందిన కొంతమంది జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం అందింది. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జూనియర్ విద్యార్థులు కోరుతున్నారు.

పోలమ్మ ఉత్తరక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

ప్రజాశక్తి -కోట : కోట మండలం, నెల్లూరుపల్లి కొత్త పాలెం గ్రామంలో ఎంపీటీసీ యానాటి నారాయణ మాతృమూర్తి పోలమ్మ ఉత్తర క్రియలలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని, అమె చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఎమ్మెల్యేతో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్,కొత్తపాలెం ఆయకట్టు అధ్యక్షులు నెల్లూరు. మోహన్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్,తీగల.సురేష్ బాబు,కోట పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మద్రి.అనీల్,కుంచం.దయాకర్,దారా.సురేష్,కోట తాహాసిల్దార్ కే.జయ జయ రావు,ఎంపీడీవో వై.వేణు,తదితరులు ఉన్నారు.

సహాయనిధితో పేదలకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలంలోని ఎస్ వి పురానికి చెందిన మాజీ సర్పంచ్ చెంగల్ రాజు కుమారుడు బొమ్మ రాజు గిరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు పడ్డారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ వారికి బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2.50 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జానా వెంకటయ్య, ధనుంజయ నాయుడు, జడ్పిటిసి సభ్యులు మురళి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నాగభూషణం రాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పశువైద్య కళాశాల విద్యార్థుల స్టైఫండ్ పెంచండి

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ర్యాలీ నిర్వహించి, పరిపాలన భవనం వద్ద బైఠాయించి స్టైఫండ్ పెంపుకై మూడవరోజు నిరవధిక సమ్మె బుధవారం కొనసాగించారు. ప్రభుత్వం నుంచి జీవో, ఫైనాన్షియల్ క్లియరెన్స్ వచ్చేంతవరకు సమ్మెను విరమించబోమని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. పలువురికి గాయాలు



ప్రమాద దృశ్యం.. ప్రమాదంలో మృతి చెందిన ప్రవీణ

ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడుపేట పూతలపట్టు హైవేపై బుధవారం తెల్లవారుజామున నాయుడుపేట, రాజగోపాల్‌పురానికి చెందిన కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురు గాయాలపాలయ్యారు. వారు తిరుపతికి వెళ్లి తిరిగి వస్తుండగా హైవేపై ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి ఢీకొనింది. అందులో ప్రయాణిస్తున్న సొల్లేటి ప్రవీణ (47)అనే మహిళ ఘటన స్థలంలోనే మృతి చెందగా, ఆమె కుమార్తె అనూషకు తీవ్ర గాయాలయ్యాయి. మరికొంత మంది స్వల్ప గాయాలతో బయట పడ్డారు. తీవ్ర గాయాల పాలైన అనూషను మెరుగైన చికిత్స కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నాయుడుపేట సీఐ బాబి తెలియజేశారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం రైల్వే గేట్ సమీపంలో రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు అన్నమయ్య జిల్లా, గుర్రం కొండ మండలం, అరిగెలవారి పల్లెకు చెందిన రవి కుమార్ యాదవ్‌గా గుర్తించారు. తన చావుకు తన తమ్ముడు రమేష్, అతని భార్య, అత్తమామలు కారణమని సెల్ఫీ వీడియోలో తెలిపాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.


చంద్రగిరిలో వరుస చోరీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం ముంగిలిపట్టు గ్రామంలో మంగళవారం రాత్రి తాళాలు వేసిన 9 ఇళ్లలో దొంగలు పడి విలువైన వస్తువులు దోచుకెళ్ళారు. సమాచారం అందుకున్న సిఐ సుబ్బరామిరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకులో నగదు కాజేస్తూ పట్టుబడిన యువకుడు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : అందరూ చూస్తుండగానే ఏకంగా బ్యాంకులోనే డబ్బులు దోచేందుకు ప్రయత్నించిన యువకుడు పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన తిరుపతిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు తిరపతి గోవిందరాజ స్వామి గుడి వెనుక ఉన్న ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్‌లో ఓ యువకుడు బ్యాంకు సిబ్బంది కళ్ళుగప్పి నగదు దొంగలించాడు. వెంటనే అక్కడి నుంచి ఉడాయించాడు. సిబ్బంది అప్రమత్తమై సీసీ కెమెరాలు ద్వారా బ్యాంకు పక్క సందులో పరిగెడుతున్న యువకుడిని గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే



ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న హర్షవర్ధన్ రాజును తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేయాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయన కుమారుడు ఆరణి మదన్ ఉన్నారు.

DOCUMENT MISSING

This is to inform the general public that I have misplaced my original title **document Number: 3269/2020, (SRO NAIDUPETA)** and I am unable to locate it. If anyone finds this document, I kindly request that it be returned to me or handed over to the Naidupeta Town Police Station. Thank you for your assistance.

SV Narayana, S/o S. Venkataiah,
5-6-64, LA Sagaram, Naidupeta,
Tirupati Dist AP.
Cell: 9884507568

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL 1st CLASS MAGISTRATE: PUTTUR.
E.A.No. 234/2008, E.P.No.7/62005,
O.S. No. 327/1987

BETWEEN
K. Subbaramaraju (Died)
K. Lakshmamma and 3 others ...Decree-Holders
AND
K. Nagaiah Naidu (Died)
K. Lakshmamma and others ...Judgment-Debtors

NOTICE TO RESPONDENTS NO. No.8, 11, 12, 21 to 25, 27 & 28;

R8:-B.Damodara, W/o Ramachandraiah, Hindu aged about 60 years, Housewife, Dasukuppam Vilg. & Post. Sathyavedu Mandal, Chittoor Dist.
R11:-. Syamala, W/o Nagaraja. D/o K.Nagaiah Naidu, Aged about 42 years, Housewife, Bazaar Street, Vadamalapet Vilg. & Mandal, Chittoor Dist.
R12. S.Naga Jyothi, W/o Purushotham, Hindu, aged about 42 years, Housewife, residing at D.No. 1-6-784, Indira Nagar, Tirupati Town, Chittoor Dist.
R21. Aruna, W/o Late Krishnamoorthy, Hindu, aged about 42 years, Bazar street, Vadamalapet Village and Mandal, Tirupati district.
R22:-.K. Balasudha, aged about 55 years, W/o Late K.Balasubramanyam
R23:- K Chakradhar, aged about 31 years, S/o Late K. Balasubramanyam
No. 22 and 23 are residing at D. No. 19-14-300/4, Raghavendra Nagar, 6th cross, Srinivasa Kalyna Mandapam Backside, Tirupati, Tirupati dist, A.P.
R24: Poojitha, aged about 30 years, W/o Udayakumar, Jali Stickers, DR Mahal Road, Opp: Ruchikara Restaurant, Tirupati. Tirupati dist, A.P..
R25:- Likitha, aged about 28 years, W/o Suresh Meghana Apartment-23-8-49, Jayasankar Nagar, Annamaiah Marg, Air By-pass road, MR Palle, Tirupati, Tirupati district, A.P.,
R27:-. K. Aravind Krishna, S/o K. Muninagulu, aged 40 years,
R28:- K. Anil Kishore, S/o K. Muninagulu, aged 37 years,
No. 27 & 28 are residing at 102, Sreepadha Ramachandra Nilayam, Tirupati town and district.
...Respondents No.8, 11, 12, 21 to 25, 27 & 28

Please take notice that, the above case was filed by the plaintiff against you for recovery of amount in the above court and same is posted on: 17.02.2025. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date: 17.02.2025

Sri. G. Raja Reddy, B.Com, LL.B
Sri. P. Kumarvel, B.Com, LL.B.
Advocates, Puttur.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) SRIKALAHASTI
E.P.NO. 31 OF 2023
O.S.NO. 522 OF 2012
(ASCJ, Tiruapthi)

Between:-
A. Swarnalatha ...**Decree Holder**
And:-
Y. Subbamma ...**Judgement Debtor**
To
J.dr: Y. Subbamma, W/o Late. y. Jayarama Setty, residing at Papanaidupeta Village, and Post, Yerpedu Mandal, Tirupathi District.

NOTICE (ORDER 21 RULE 54 C.P.C). TO JUDGEMENT DEBTOR

Please take Notice that the above E.P. filed by the Decree Holder for realization of the Decree amount and the matter is posted to 17-02-2025 for your appearance either in person or through your counsel at 10.30 a.m., in the above court, in the event of your absence, the matter will be decided ex-parte. Date of hearing: 17-02-2025.

SCHEDULE

Tirupathi District - Sri Balaji Registration District, Tirupathi - Srikalahasti Sub District- Yerpedu Mandal - Penumallam Village Lands Patta No. 565-bearing the following survey numbers and extents:-

S.No.	Survey No.	Extent Ac. Cents	Wet or Dry	D.Hr Value
1	191/2B	0.17	Wet	50,000.00
2	191/3	0.42	Wet	1,00,000.00
3	1914c	0.4050	Wet	90,000.00
4	191/6	0.73	Wet	1,60,000.00
5	191/7	0.51	Wet	60,000.00
Total		Ac.2.235 Cents	Total	4,60,000.00

Common boundaries for 1 to 5 items: East: Channel, South: Channel, West: Yanadi Colony and North: Road.

(BY ORDER OF COURT)
G.RAJESWARA RAO,
ADVOCATE FOR DECREE HOLDER.

IN THE COURT OF ADDITIONAL DISTRICT JUDGE No. IV AT PONNERI
I.A. No. 2 / 2024
in
O.S. No. 265 / 2022

Bhavani and 2 Others
. . . **Petitioners / Plaintiffs**
-Vs-
Sakkubai and 11 Others
. . . **Respondents / Defendants**

To
R11/D11, THILAGAVATHI, W/o. Balasubramaniam, D/o. (Late) M.Ranga nathapillai, No.19-2-25, Kennedy Street, Tirupati, Andhra Pradesh.

NOTICE

It is notified that the above named petitioners / plaintiffs had filed the above Original Suit for Partition as against you and other respondents / defendants. The same is posted for your appearance on 19-03-2025, you are hereby called upon to appear before the above said court on that day at 10.30 a.m. and submit your objection either in person or by a duly instructed advocate, failing which the case will be decided in your absence.

Yours,
M/s. S.THANIGAIMANI,
Counsel for Petitioners / Plaintiffs
Advocate, Ponneri.

IN THE COURT OF PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
I.A No.2 of 2023
In
O.S No.137 of 2017

Mr.VA.Saravanakumar ...**Petitioner/Plaintiff**
-Vs-
Rajeswari and others
...**Respondents/Defendants**

To
Vijaya, (R5)W/o.Velu, Chenkalamman Koil Street, Sulurpet, Andhra Pradesh.

PAPER PUBLICATION

Please take notice that the above suit, I.A No. 2 of 2023 in O.S No.137 of 2017 is posted for your appearance on 17.02.2025 and you are called upon to appear before the aforesaid Court on that day at 10.30 a.m either in person or through your pleader, failing which the case will be called and decided in your absence.

Mr.R.MUNUSWAMY
Counsel for Petitioner/Plaintiff
Advocate, Ponneri.

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE, TIRUPATI
A.S.No. 3 of 2024

J.Santhamma (died) & others ...Appellants
V/s
K.Munirajamma & Others ...Respondents

APPEAL NOTICE TO RESPONDENTS NO. 1, 3,4 and 5

R1) Konangi Munirajamma, W/o Late K. Gangulu, Residing at D.No. 29/C, West Railway Quarters, Tirupati.
R3) Konangi Venugopal, S/o K. Chandraiah D.No.8-16, 1st floor, S.V.U. Employees Co-op House Building Society Ltd., Vidyanagar North, Tirupati.
R4) Konangi Chiranjeevi Rambabu @ Kesi S/o K. Chandraiah, D.No.8-16, 1 floor, S.V.U. Employees Co-op House Building Society Ltd., Vidyanagar North, Tirupati.
R5) Konangi Geetha, D/o K.Chandraiah Residing at D.No. 23-5-272, M.R. Palli Road, Tirupati.

Please take notice that the above appeal is stands posted to 28.02.2025 for your appearance. You are therefore directed by the above Court to attend on 28-02-2025 at 10.30 a.m. and represent the matter either in person or through your Advocate, failing which the matter will be decided exparte.

D.L.R.BALAKRISHNA SATYAM
CH.V.B.MURALIKRISHNA
Advocates for Appellants
D.No. 13-5-558, TATA Nagar, Tirupati.

Before the Hon'ble District Consumer Redressal Commission-II, Tirupati
I.A.No. 167/2024, CC.No.65/2024

P.Lakshmi W/o Late Pavan Kumar
D.No.10-1-9, Akuthota Street, Tirupati
...Petitioner/Complainant
V/s
The Branch Manager, State Bank of India, Rly Kodur Branch, YSR Kadapa District & another
...Respondents/Opposite Partys

NOTICE RESPONDENT NO.2

R2) Parnam Sasikala W/o Late Subbarayudu. D.No.20-3-18/2A, Sivajyothi Nagar, Tirupati Town & Mandal, District.

మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టువారు తేది. 10.02.2025 వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం 10.30 గంllలకు నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 10.02.2025

పి.లక్ష్మి, పిటీషనర్, తిరుపతి

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL 1ST CLASS MAGISTRATE: PUTTUR
O.S. No. 231/2023

BETWEEN
B. Suguna ....Plaintiff.
AND
P. Bharathi and another ...Defendants

SUMMONS TO DEFENDANT No.2

DEFENDANT No.2:-
N. Kavitha, W/o N. Eswar Reddy, Hindu, aged about 39 years, Cultivation, Kesavayanagunta village, Thirupathi town and Dist.
...Defendant No.2

Please take summons that, the above case was filed by the plaintiff as against you and some others for permanent injunction in the above court and the same is posted on: 27.02 2025. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date:27.02.2025

G. Raja Reddy, B.Com, LL.B.
P. Kumarvel, B.com, L.L.B.,
Advocates. Puttur.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP.No. 5985 OF 2024

1. Sudharsanan
2.S.R.Sathivikha (minor Rep by her father and Guardian
3.R.Kala (Mr.Sudharasanan the first petitioner) ...**Petitioners**

VS

1.Jaya vin Travels Pvt Ltd **1st Respondent**
2.TATA AIG General Insurance, Co, Ltd ...**2nd Respondent**
3.U.Rajesh kumar ...**3rd Respondent**
4. United India Insurance, Co, Ltd ...**4th Respondent**
5. Ponnuvelu ...**5th Respondent**
6. Chola MS General Insurance, Co, Ltd ...**6th Respondent**

TO
Ponnuvelu, Son of Mari, No.1-157, Pudi, Tada, Pudi, Tada Sri Balaji, Andhra Pradesh-524401. ...**5th Respondent**

Take notice that the above case is posted to 28.02.2025 at 10.30am before the Hon'ble CHIEF COURT Judge of Motor Accident Claims Tribunal, Chetinai for your appearance either, in person or through pleader without fail or otherwise the matter wil) be decided in your absence.

Sd L.CHENKUTTUVAN
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP .No. 5955 OF 2024

1. Sudharsanan
2.S.R.Sathivikha (minor Rep by her father and Guardian Mr.Sudharasanan the first petitioner ...**Petitioners**

VS

1.Jaya vin Travels Pvt Ltd **1st Respondent**
2.TATA AIG General Insurance, Co, Ltd ...**2nd Respondent**
3.U.Rajesh kumar ...**3rd Respondent**
4. United India Insurance, Co, Ltd ...**4th Respondent**
5. Ponnuvelu ...**5th Respondent**
6. Chola MS General Insurance, Co, Ltd ...**6th Respondent**

TO
Ponnuvelu Son of Mari, No.1-157, Pudi, Tada, Pudi, Tada Sri Balaji, Andhra Pradesh-524401 ...**5th Respondent**

Take notice that the above case is posted to 28.02.2025 at 10.30am before the Hon'ble CHIEF COURT Judge of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.

Sd L.CHENKUTTUVAN
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner

సేవల గుర్తింపునకే గంగులప్పకు గౌరవ డాక్టరేట్

అభినందన సభలో టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: టీటీడీ అన్నమాచార్య కళాకారుడైన ఎం గంగులప్ప కళాకారుడిగా చేసిన సేవలు గుర్తించి భారత వర్చువల్ బెంగళూరు యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇవ్వడం చాలా సంతోషమని టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం అన్నారు. యశోద నగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైద్యం శాంతారామ్ మాట్లాడుతూ ఎం గంగులప్పా కళాకారుల సమస్యల కోసం కృషి చేయడమే కాకుండా, కళ్యాణ్ కట్టలో పనిచేస్తున్న వారికోసం కృషి చేశాడని కొనియాడారు. అన్నమాచార్య కళాకారులు సమస్యలను పాలక మండలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు. నాయా బ్రాహ్మణ ఏపీ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ తనకోసం కాకుండా, ఇతరుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంలో గంగులప్ప ముందుంటారని అందుకే గౌరవ డాక్టరేట్ ఇచ్చారని కొనియాడారు. అనంతరం ఎం గంగులప్పను అన్నమాచార్య కళాకారులు సన్మానించారు. గంగులప్ప మాట్లాడుతూ సిఐటియు పోరాట స్ఫూర్తితోనే అన్నమాచార్య కళాకారుల సమస్యలు, కళ్యాణకట్ట కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని పేర్కొన్నారు. తనకు చేసిన సన్మానం మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ దగ్గుపాటి శ్రీహరి, అన్నమాచార్య కళాకారులు నటరాజ్, టీ మురళి, చంద్రశేఖర్, కీబోర్డ్ మురళి ,పాస్ సంస్థ నిర్వాహకులు మురళీకృష్ణ, మ్యూజిక్ కాలేజ్ డోల్ వాయిద్య కారుడు సత్యనారాయణ, రిటైర్డ్ టిటిడి డిప్యూటీ ఈఓ ధనంజయులు, సుగుణ, పూర్ణిమ, కవిత, సుమతి, రమ్యకృష్ణ పాల్గొన్నారు.



ఎంఆర్‌పిఎస్ నివాళి

ప్రజాశక్తి -సత్యవేడు: ఆటో డ్రైవర్ లక్ష్మయ్యపై దాడి చేసి మృతికి కారకులైన అగ్రకులస్తులను వెంటనే అరెస్టు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. దళితుడైన లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మయ్యను విచక్షణా రహితంగా దాడి చేసి,అతడి మరణానికి కారకుడైన జగదీష్ రాజు, భాస్కర్ రాజు,లను వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్య కేసుపై తక్షణమే స్పందించి అరెస్టు చేసి జైలుకు పంపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసుదేవరావు మాదిగ, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిపట్టు రాఘవయ్య మాదిగ డిమాండ్ చేశారు. సత్యవేడు మండలం ఓబులరాజు కండ్రిగ అరుంధతి వాడ చెందిన లక్ష్మయ్య ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తుండగా అదే గ్రామానికి చెందిన అగ్ర కులస్తులు భాస్కర్ రాజు, ఆయన కుమారుడు జగదీష్ రాజు దళితుడైన లక్ష్మయ్యపై దాడి చేసి కులం పేరుతో దూషించి తీవ్రంగా కొట్టడం వల్లే మరణించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పోలీస్ అధికారులు సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడి మరణానికి కారకులైన అగ్ర కులస్తులను అరెస్టు చేసి రిమాండ్ పంపించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయంతో పాటు వారి కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం , రెండు ఎకరాల భూమిని, ఇంటి స్థలాన్ని ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి

ప్రజాశక్తి - సత్యవేడు: సీనియర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సీనియర్ ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిల్ కుమార్, రాజేష్, శివరాం, సురేష్, సలీంఅమీన్, సుధీర్ కుమార్, దస్తగిరి, కృష్ణవేణి, గీత, ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

తేనె మంచు నివారణ చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: మామిడిలో ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో మామిడి పూతలు బాగా వస్తున్నాయని తగిన సమయంలో వచ్చిన మామిడి పూతకు నివారణ చర్యలు చేపట్టాలని మండల ఉద్యాన శాఖ అధికారి శివకుమారి తెలిపారు. రైతులు పూతదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు 30 మందికి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యకులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా డాక్టర్ సి. ఆర్ .రెడ్డి ఆరోగ్య సంజీవని అనే కార్యక్రమం ద్వారా డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి సహకారాలతో నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాము, కె.ఆర్.ఎం, పెంచలయ్య , యశ్వంత్, వెంకటేశ్వర్లు, ముని ప్రసాద్ , కృష్ణ రెడ్డి, నాగేంద్ర , సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కెఆర్ లో ఓపెన్ డే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక ఎస్.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ ఆదేశాను సారస్త్ర బుధవారం ఓపెన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ కళాశాలను సందర్శించి రాబోయే విద్యా సంవత్సరంలో తాము ఎంచుకున్న గ్రూపులో ప్రవేశం పొందేందుకు గల అవకాశాలను, అందుబాటులో ఉన్న వివిధ కోర్సుల వివరాలు తెలుసుకున్నారు.

హాస్టల్లో వసతి, సౌకర్యాలు భేష్

ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ప్రశంస

ప్రజాశక్తి -దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చింతా విజయ ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సౌకర్యాలపై పిల్లలతో మాట్లాడి ఆరా తీశారు. అన్నీ బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.

మామిడి పూతకు మందులు పిచికారి చేయాలి

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు:

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వున్నందున మామిడిలో ఈ సంవత్సరం పూత బాగా వస్తోంది. ఈ పచ్చి పూత దశలో రెండవ దఫా మందులు పిచికారీ తప్పని సరిగా చేయాలని మండల ఉద్యానశాఖాదికారి శివకుమారి రైతలకు సూచించారు. బుధవారం రంగన్నగారిగడ్డ, కోటబైలు, చిన్నగొట్టిగల్లు పంచాయితీల్లోని మామిడీ తోటలను పరిశీలించి రైతులకు తగు సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పూర్ణిమ రైతులు పాల్గొన్నారు.

గుండె పోటు పట్ల అప్రమత్తంగా ఉందాం..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: గుండె పోటు వచ్చినపుడు అప్రమత్తంగా ఉండాలని పుత్తూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కృష్ణ కాంత్ చెప్పారు. పుత్తూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రిలో బుధవారం గుండె పోటు లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ అశోక్ వర్ధన్, హిమబిందు, ఉదయ్, ప్రకాష్, హెడ్ నర్స్ దిల్షాద్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ అన్నా దొరలు పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్‌గా శాంతినాడార్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్:

వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 302 (రాయలసీమ, తమిళనాడు, కర్ణాటక, కేరళ) రాష్ట్రాల డిప్యూటీ గవర్నర్ గా తిరుపతికి చెందిన వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యురాలు అయిన శాంతినాడార్‌ని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షు రాలు ప్రభావతి నియమించారు. డిస్ట్రిక్ట్ 302 పరిధిలో ఉండే వాకర్స్ అసోసియేషన్లను బలోపేతం చేసి సమాజసేవకు నడుం కట్టి అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని శాంతినాడార్ అన్నారు. వాకర్స్ శ్రేయస్సు కోసం ఆరోగ్య అవగాహన సదస్సులను, రక్తదాన శిబిరాలను నిర్వహించి ఆరోగ్య పరిరక్షణను దోహదపడేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనకు పదవి రావడానికి కారణమైన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు డాక్టరు రవిరాజు , ఆర్కాట్ కృష్ణప్రసాద్, మాధవ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, డ్రైనేజీ క్లీనింగ్ పై పంచాయతీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, సాధ్యమైనంత త్వరగా చెత్త నుండి సంపద కేంద్రాలు ప్రారంభానికి సిద్ధం చేయాలని తిరుపతి జిల్లా పంచాయతీ అధికారి సుశీల అధికారులను ఆదేశించారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో విస్తరణ అధికారులు పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డి.ఎల్.పి.వో వెంకటరమణ, ఎంపీడీవో మధుసూదన్ రావు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి సుశీల

ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్‌పో పోస్టర్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఈ నెల 8, 9 తేదీలలో నిర్వహించనున్న స్వాతంత్ర్య సమరయోధుల వర్ణచిత్రాల ప్రదర్శన పోస్టర్‌ను దువ్వూరు రమణమ్మ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడు తూ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడి అసువు లు బాసిన అమరవీరుల చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం ఈ నెల 8, 9 తేదీలలో ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డీఆర్ డబ్ల్యూ కళాశాలలో నిర్వహించనున్న స్వాతంత్ర్య సమర యోధుల వర్ణచిత్రాల ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డబ్ల్యూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ సభ్యులు నాసిన భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వక్తలు

ఐకాన్లు, సెలబ్రిటీల ప్రఖ్యాత హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ గమ్యం

యూజీనిక్స్ హెయిర్ సైన్సెస్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: యూజీనిక్స్ హెయిర్ సైన్సెస్, హెయిర్ రీస్టోరేషన్‌లో స్వర్ణ ప్రామాణికంగా స్థాపితమైంది. ఇది క్రికెట్ దిగ్గజాలు, అంతర్జాతీయ క్రీడాకారులు, బాలీవుడ్ ప్రముఖుల నమ్మకాన్ని పొందింది. ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబై, హైదరాబాదు, భువనేశ్వర్‌లో ఆధునిక క్లినిక్‌లు ఉన్న యూజీనిక్స్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సొల్యూషన్స్ కోసం ప్రధాన గమ్యం అవుతోంది. ఇది శాస్త్రీయ నిపుణతతో కళాత్మక దక్షతను సమ్మిళితం చేస్తుంది. లెజెండ్స్‌తో చేరండి క్రికెట్ ఎలైట్ నమ్మకంతో ఎంచుకున్న బ్రాండ్ క్రికెట్ దిగ్గజాలు మోహమ్మద్ శమీ, రవి శాస్త్రి, మోహమ్మద్ అజహరుద్దీన్, మైఖేల్ బేవెన్ తమ నమ్మకాన్ని ఎగ్ జీనియస్‌పై ఉంచారు. వారు దీనికి చెందిన ఆధునిక హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సాంకేతికతలు కలిగిన ట్రాన్స్‌ఫర్మేటివ్ శక్తిని గా అనుభవించారు. సహజమైన, సమ్మిళితమైన, దీర్ఘకాలిక ఫలితాలను అందించడానికి ప్రఖ్యాతమైన ఎగ్జినిస్ ఇప్పుడు క్రికెట్ , దాని బయట ఉన్న ప్రతిష్టాత్మక వ్యక్తుల ఎంపికగా మారింది.

పనిచేయని ఏటీఎంలు

మహిళా వర్సిటీ వద్ద ఖాతాదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఇరువైపులా ఉన్న యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల ఏటీఎంలు రెండు సెంటర్లు ఉన్నాయి. ఈ రెండు సెంటర్లలో ఏటీఎం మిషన్లు వారం రోజులుగా పూర్తిగా పనిచేయడం లేదు. శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది, ఉద్యోగులు అత్యవసర పనుల నిమిత్తం డబ్బులు డ్రా చేసుకునేందుకు ఏటీఎం సెంటర్లోకి వెళితే అవి పని చేయక పోవడంతో తీవ్ర నిరాశతో వెనుతిరిగి వెళుతున్నారు. ప్రభుత్వ బ్యాంకింగ్ రంగ సంస్థలైన యూనియన్ బ్యాంక్, ఎస్‌బిఐలలో ఏటీఎంలు వారం రోజులుగా పనిచేయక పోవడం ఇప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోవడం దారుణమని సిబ్బంది వాపోతున్నారు. అంతేకాదు విశాల్ మార్ట్ ఎదురుగా ఉన్న ఈ ఏటీఎం సెంటర్లలో విశాల్ మార్ట్‌కు వచ్చే వినియోగదారులు సైతం ఈ ఏటీఎం కేంద్రాలను వినియోగిం చుకుంటారు. తీవ్ర రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఏటీఎంలు పనిచేయక పోవడంతో విద్యార్థినులే కాకుండా బయట వ్యక్తులు, ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు ఈ సమస్యను గుర్తించి ఏటీఎంలను సరిచేసి పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా మంచి నిర్వహణ చేపట్టాలని, అక్కడ ఏటీఎం సెంటర్లలో భద్రత సిబ్బందిని సైతం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



పనిచేయని ఏటీఎంలు